సంపుటి :02 సంచిక :74 పేజీలు :05
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
శుక్రవారం 02, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 37



## గవర్నర్ చెంతకు కాంగ్రెస్ నేతలు

- బీసీ రిజర్వేషన్లబిల్లు ఆమోదించినందుకు కృతజ్ఞతలు
- కులగణనలో తెలంగాణ దేశానికే ఆదర్శం.. మంత్రి పొన్నం
- కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే కుల గణన.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

02

## 'రియల్' ఇంజినీర్లు

వ్యాపార రంగంలోకి కేటీపీపీలోని కొందరు ఇంజనీర్లు


- ప్రధానంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు
- స్థానికులతో కలిసి భూపాలపల్లితో పాటు వరంగల్ నగరంలో రియల్ బిజినెస్
- నిఘా విభాగాల దృష్టికి సదరు ఇంజనీర్ల వ్యవహారం
- ఆరా తీయగా నిజమేనని తేలిన వైనం
- రియల్ జాబితాలో ఉన్నది లాంగ్ స్టాండింగ్ ఇంజనీర్లే
- చర్చనీయమైన కేటీపీపీలోని కొందరు ఇంజనీర్ల తీరు

03




భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఇంజనీర్లు కొందరు ప్రైవేట్ గా బిజినెస్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. స్థానికుల్లో కొందరితో కలిసి భూపాలపల్లితో పాటు వరంగల్ వంటి మహానగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం ప్రభుత్వ నిఘా వర్గాల దృష్టికి వచ్చినట్లు సమాచారం. దీంతో నిఘా వర్గాల అధికారులు ఆరా తీయగా వాస్తవమేనని తేలినట్లు వినికిడి. విశ్వసనీయ సమాచారం మేరకు నిఘా వర్గాలకు అందిన ఇన్ఫర్మేషన్ ప్రకారం రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టిన కేటీపీపీలోని కొందరు ఇంజనీర్ల వివరాలు 'అక్షరదర్బార్' దృష్టికి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పలువురు ఇంజనీర్లు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి పట్టుబడిన నేపథ్యంలో కేటీపీపీలోని కొందరు ఇంజనీర్ల తీరు ప్రస్తుతం చర్చనీయమైంది.

- అక్షరదర్బార్, వరంగల్



## దేవాదులలో అవినీతి జలగ!


### ఏటూరునాగారంలో మరో హరిరాం

ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్ మాజీ ఈఎన్సీ హరిరాం అరెస్టయ్యాడు. అవినీతి నిరోధక శాఖ అధికారులు సదరు అధికారితో పాటు అతడి కుటుంబ సభ్యుల పేరుపై వందలాది కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఈ కేసులో ప్రస్తుతం న్యాయస్థానం హరిరాంకు రిమాండ్ విధించింది. హరిరాం అవినీతి అక్రమాల అంశం మరువకముందే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే నీటిపారుదలశాఖలో మరో అధికారి అవినీతి లీలలు చర్చనీయాంశమయ్యాయి. సదరు అధికారి ఏటూరునాగారంలో ఆరేళ్లుగా పాతుకుపోయి లంచావతారమెత్తాడని, ఆదాయానికి మించి ఆస్తుల విషయంలో.. ఇతడి స్థిర, చరాస్తులను బయటకు తీస్తే హరిరాం ఆస్తులను మించి ఉంటాయని చర్చించుకుంటున్నారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

- ఇరిగేషన్‌శాఖలో చక్రం తిప్పుతున్న అధికారి
- ఫైలు కదలాలన్నా, బిల్లులు రావాలన్నా.. ఆయన చేయి తడపాల్సిందే..
- ఆరేళ్లుగా పాతుకుపోయి.. వందల కోట్లు కొల్లగొట్టిన వైనం..
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశం

02



## అకాల వర్షం రైతన్న శోకం..

- కాటారం సబ్ డివిజన్‌లో భారీ వర్షం
- తగిసి మద్దిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- మహదేవపూర్ లో రైతుల పరిస్థితి మరింత దయనీయం

03

కంటి మీద కునుకులేకుండా ఆరుగాలం శ్రమించి రైతన్నలు పండించిన ధాన్యంపై అకాల వర్షం కాటేసింది. ఇంకొన్ని రోజులైతే ధాన్యం పైసలు తమ చేతికొస్తాయని ఎదురుచూసిన రైతన్నల ఆశలు అడియాశలయ్యాయి. దీంతో చేతికొచ్చిన ధాన్యం వరదనీటిలో కొట్టుకుపోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరుగా విలపించిన ఘటన కాటారం సబ్ డివిజన్ మండలాల్లో చోటుచేసుకుంది. ముఖ్యంగా మహదేవపూర్ మండలకేంద్రంలోని ఎర్రచెరువు సమీపంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ మొత్తంలో ధాన్యం తడవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలోకి వరదనీరు చేరడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షం కురవడంతో పక్కనే చెరువు, అటవీ ప్రాంతం ఉండగా అందులోనుంచి వరదనీరు భారీగా వచ్చి కల్లానికి చేరుకోవడంతో కల్లం కొట్టుకుపోయింది. - అక్షరదర్బార్, కాటారం

## 13 నీట్ పరీక్షా కేంద్రాలు




- పటిష్ట బందోబస్తు
- 5,260 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

03

## డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్

- మూడు విడతల్లో దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల29, జూన్ 13, ఇదే నెల 23న సీట్ల కేటాయింపు
- వచ్చే నెల 30 నుంచి తరగతుల ప్రారంభం

02

# అపరిశుభ్రంగా చలివేంద్రం

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు




అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ప్రజలకు, బాటసారులకు ఎండాకాలంలో దప్పిక తీర్చేందుకు పాత మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో అపరిశుభ్రంగా మారిపోయింది. చలివేంద్రం చెత్తతో నిండి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చలివేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు 'దోస్త్' నోటిఫికేషన్

- మూడు విడతల్లో దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల29, జూన్ 13, ఇదే నెల 23న సీట్ల కేటాయింపు
- వచ్చే నెల 30 నుంచి తరగతుల ప్రారంభం

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ (దోస్త్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వవచ్చు. మొదటి ఫేజ్‌లో ఈనెల 3 నుంచి 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉంది. 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో ఫేజ్ మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. 30వ తేదీ నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉంది. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడో ఫేజ్‌లో జూన్ 13 నుంచి ఇదే నెల 19లోపు దరఖాస్తులు సమర్పించవచ్చు. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉంది. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభమవుతాయి.



www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people


# గవర్నర్ చెంతకు కాంగ్రెస్ నేతలు

- బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు కృతజ్ఞతలు
- కులగణనలో దేశానికే తెలంగాణ ఆదర్శం : మంత్రి పొన్నం
- కాంగ్రెస్ ఒత్తిడితోనే కుల గణన : పీసీసీ చీఫ్

కేంద్ర ప్రభుత్వం జనగణనలో భాగంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ విజయశాంతి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వీహెచ్, మధుయాష్కి తదితరులు హైదరాబాద్లోని రాజ్భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి ప్రామాణికంగా స్పష్టమైన లెక్కల్ని వెల్లడించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణన, కులగణన చేపడుతోందని పేర్కొన్నారు. చౌకబారు విమర్శలు చేసేవారు ఇప్పటికైనా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.



# క్రీడల క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: సమ్మర్ తైకాండో క్రీడల క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం సమ్మర్ తైకాండో క్రీడా క్యాంపులను మండల కేంద్రంలోని కాఫెడ్ గ్రౌండ్లో రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలంలో తైకాండో మాస్టర్ గా గొంది హనుమంతు నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాఫెడ్ డైరెక్టర్ లూర్దు రాజు, పి సూర్యనారాయణ, ఎస్ బుజంగరావు, కలకోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# 'దేవాదుల'లో అవినీతి జలగ !

- ఏటూరు నాగారంలో మరో హరిరాం
- ఇరిగేషన్ శాఖలో చక్రం తిప్పుతున్న అధికారి
- ఫైలు కదలాలన్నా, బిల్లులు రావాలన్నా.. ఆయన చేయి తడపాల్సిందే..
- ఆరేళ్లుగా పాతుకుపోయి.. వందల కోట్లు కొల్లగొట్టిన వైనం..
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి : ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్ మాజీ ఈఎన్సీ హరిరాం అరెస్టయ్యాడు. అవినీతి నిరోధక శాఖ అధికారులు సదరు అధికారితో పాటు అతడి కుటుంబ సభ్యుల పేరుపై వందలాది కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఈ కేసులో ప్రస్తుతం న్యాయస్థానం హరిరాంకు రిమాండ్ విధించింది. హరిరాం అవినీతి అక్రమాల అంశం మరువకముందే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే నీటిపారుదలశాఖలో మరో అధికారి అవినీతి లీలలు చర్చనీయాంశమయ్యాయి. సదరు అధికారి ఏటూరు నాగారంలో ఆరేళ్లుగా పాతుకుపోయి లంచావతారమెత్తాడని, ఆదాయానికి మించి ఆస్తుల విషయంలో.. ఇతడి స్థిర, చరాస్తులను బయటకు తీస్తే హరిరాం ఆస్తులను మించి ఉంటాయని చర్చించుకుంటున్నారు.

## వందల కోట్ల సొమ్ము స్వాహా..

ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల సాగునీటి అవసరాలు తీర్చేందుకు 2001లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గోదావరిపై దేవాదుల ఎత్తిపోతల పనులను ప్రారంభించారు. ఆస్ట్రియా ప్రభుత్వ రుణంతో మూడు దశల్లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ఆసియాలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాల్లో ఒకటి. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం దేవాదుల, గంగారం పరిధిలోని నదిపై పనులు జరుగుతున్నాయి. ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా కరకట్టలు, రిజర్వాయర్లు, కెనాల్స్, సాంకేతిక సామగ్రి.. ఇలా అన్ని పనులు ప్రస్తుతం ఆ ఇరిగేషన్ అధికారి ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి. ఏటూరు నాగారం కేంద్రంగా ఆ అధికారి చక్రం తిప్పుతూ వందల కోట్ల సొమ్ము దోచేశాడు.

## - ప్రైవేటు భవనంలో ఆఫీస్..

ఆంధ్రప్రదేశ్కు చెందిన సదరు అధికారి ఆరేళ్ల నుంచి దేవాదుల ప్రాజెక్టుకు కీలక అధికారిగా పనిచేస్తున్నాడు. విధులు చేపట్టిన అనతి కాలంలోనే డిపార్ట్మెంట్లో తనకు నమ్మకమైన వ్యక్తులను కూడగట్టాడు. ఏటూరునాగారం కేంద్రంగా ఆ అధికారి చక్రం తిప్పుతూ అవినీతి దందాకు తెరతీశాడు. దేవాదుల ప్రాజెక్ట్ పరిధిలో ఇక పని మొదలు పెట్టాలన్నా, పూర్తవ్వలన్నా.. కాంట్రాక్టరుల ఇతని చేయి తడపాల్సిందే. హనుమకొండలోని ఒక ప్రైవేటు భవనంలో అనధికారికంగా ఈ అధికారి ఆఫీసు నడుపుతున్నాడు. పేరుకే ఆఫీసు కానీ.. ఆయనెప్పుడూ హైదరాబాద్కే పరిమితమవుతాడు. కిందిస్థాయి పనులన్నీ కిందిస్థాయి అధికారులే చక్కబెడుతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతున్నారు. అంతేకాదు సదరు అధికారి మరో పోస్టులో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

## - ఏయే పనుల్లోనంటే..?

దేవాదుల ప్రాజెక్ట్, మోడికుంట వాగు, పాలెం వాగు, మల్లూరు వాగు, గోదావరిపై కరకట్టలు, రిజర్వాయర్లు, పంట కాలువలు.. ఇలా ఇరిగేషన్శాఖకు సంబంధించిన ఏ పని అయినా సదరు అవినీతి అధికారి కనుసన్నల్లో జరగాల్సిందే. గత ప్రభుత్వం సమ్మక్క సారక్క బరాజ్ పనులు సైతం ఇతడి ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి. ఫైలు కదలాలన్నా, బిల్లులు రావాలన్నా.. ఆయన చేయి తడపాల్సిందే.. ఇక్కడ అక్రమంగా కూడబెట్టిన సొమ్మును ఆ అధికారి ఆంధ్రాకు తరలించి.. వాటిని స్థిర, చరాస్తులుగా మారుస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. ఈయన ఆస్తులన్నీ విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో ఉంటాయని తెలిసింది. గడిచిన ఆరేండ్లలోనే వందల కోట్లకు పడగలెత్తాడని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం చర్చ నడుస్తున్నది. ఆదాయానికి మించి ఆస్తుల పోగు అంశంలో ప్రభుత్వం తక్షణం స్పందించి దర్యాప్తు చేస్తే ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈఎన్సీ హరింరాం కంటే ఎక్కువ ఆస్తులు బయటపడవచ్చని అంచనా వేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్



అక్షర దర్బార్, తొర్రూరు : రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన పెండోట నాగమణి-శ్రీనివాస్ దంపతుల కూతురు యశశ్విక-మణికంఠ చారి వివాహం శుక్రవారం తొర్రూరు మండలం నాంచారిమడూరులో జరిగింది. వివాహ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో సురేష్, కన్నయ్య, సాయి, నాగరాజు, సుమలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల సర్కిల్లో 14 మంది

# సిబ్బంది బదిలీ

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ చిట్యాల సర్కిల్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్లో 14 మంది పోలీసు సిబ్బంది బదిలీ అయ్యారు వీరిలో ఒక ఏఎస్ఐ ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్ పదిమంది కానిస్టేబుల్ ఉన్నారు కాగా జిల్లావ్యాప్తంగా 63 మంది సిబ్బంది బదిలీ కాగా శుక్రవారం జిల్లా ఎస్పీ కిరణ్ కరే ఉత్తర్వులు జారీ చేశారు,

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

# పూర్తి చేయండి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్ భూపాలపల్లి: ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుండి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.




## అకాల వర్షం..

# అపార నష్టం..!

- కాటారం సబ్ డివిజన్ లో కురిసిన వర్షం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన వరి ధాన్యం
- మహదేవపూర్ లో రైతుల పరిస్థితి మరింత దయనీయం

అక్షరదర్బార్, కాటారం: కంటి మీద కునుకులేకుండా ఆరుగాలం శ్రమించి రైతన్నలు పండించిన ధాన్యంపై అకాల వర్షం కాటేసింది. ఇంకొన్ని రోజులైతే ధాన్యం పైసలు తమ చేతికొస్తాయని ఎదురుచూసిన రైతన్నల ఆశలు అడియాశలయ్యాయి. దీంతో చేతికొచ్చిన ధాన్యం వరదనీటిలో కొట్టుకుపోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరుగా విలపించిన ఘటన కాటారం సబ్ డివిజన్ మండలాల్లో చోటుచేసుకుంది. ముఖ్యంగా మహదేవపూర్ మండలకేంద్రంలోని ఎర్రచెరువు సమీపంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ మొత్తంలో ధాన్యం తడవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలోకి వరద నీరు చేరడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షం కురవడంతో పక్కనే చెరువు, అటవీ ప్రాంతం ఉండగా అందులోనుండి వరదనీరు భారీగా వచ్చి కల్లానికి చేరుకోవడంతో కల్లం కొట్టుకుపోయింది.ఈ క్రమంలో 63 మంది రైతుల ధాన్యం తడిసిగా మరో 14 మంది రైతుల ధాన్యం పూర్తిగా వరదకు కొట్టుకుపోయింది. మొత్తంగా 2590 క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.అలాగే కాటారం,మహాముత్తారం,పలిమెల,మల్హర్ మండలాల్లో సైతం ధాన్యం తడిసిముద్దవ్వడంతో ప్రభుత్వమే ఆదుకోవాలంటూ రైతులు వేడుకుంటున్నారు.





### మహదేవపూర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొలకెత్తక ముందే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలను నమోదు నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలు పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్ తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 13 నీట్ పరీక్షా కేంద్రాలు

- 5,260 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ: ఈ నెల 4న మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఉండగా ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగామలో 2 ఉన్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు. ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుండగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుంది. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీలు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ సీపీ తెలిపారు



## 'రియల్'

# ఇంజినీర్లు

- వ్యాపార రంగంలోకి కేటీపీపీలోని కొందరు ఇంజినీర్లు
- ప్రధానంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు
- స్థానికులతో కలిసి భూపాలపల్లితో పాటు వరంగల్ నగరంలో రియల్ బిజినెస్
- నిఘా విభాగాల దృష్టికి సదరు ఇంజినీర్ల వ్యవహారం
- ఆరా తీయగా నిజమేనని తేలిన వైనం
- రియల్ జాబితాలో ఉన్నది లాంగ్ స్టాండింగ్ ఇంజనీర్లే
- చర్చనీయమైన కేటీపీపీలోని కొందరు ఇంజినీర్ల తీరు

అక్షరదర్బార్, వరంగల్ : భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ఇంజనీర్లు కొందరు ప్రైవేట్ గా బిజినెస్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. స్థానికుల్లో కొందరితో కలిసి భూపాలపల్లితో పాటు వరంగల్ వంటి మహానగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం ప్రభుత్వ నిఘా వర్గాల దృష్టికి వచ్చినట్లు సమాచారం. దీంతో నిఘా వర్గాల అధికారులు ఆరా తీయగా వాస్తవమేనని తేలినట్లు వినికిడి. విశ్వసనీయ సమాచారం మేరకు నిఘా వర్గాలకు అందిన ఇన్ ఫర్మేషన్ ప్రకారం రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టిన కేటీపీపీలోని కొందరు ఇంజనీర్ల వివరాలు 'అక్షరదర్బార్' దృష్టికి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పలువురు ఇంజనీర్లు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి పట్టుబడిన నేపథ్యంలో కేటీపీపీలోని కొందరు ఇంజనీర్ల తీరు ప్రస్తుతం చర్చనీయమైంది.

**– ఆ ఇంజనీర్లు ఎవరంటే..**

కేటీపీపీలోని ఇంజనీర్లలో కొందరు దశాబ్దానికి పైగా, మరికొందరు ఇంజనీర్లు అయిదారేళ్లకు పైగా ఇక్కడే పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఉన్న ఇంజనీర్లలో కొందరు రియల్ ఎస్టేట్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టినట్లు నిఘావిభాగాల దృష్టికి వచ్చిందని సమాచారం. నిఘా విభాగాలకు అందిన సమాచారం ప్రకారం కేటటీపీపీలో పనిచేస్తున్న ఇంజనీర్లలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టిన ఇంజనీర్లలో ఏడీఈలు ఎక్కువ మంది ఉన్నట్లు తెలిసింది. వీరిలో కొందరు ఇక్కడకు ఏఈగా వచ్చి పదోన్నతి పొందాక ఏడీఈగా కూడా ఇక్కడే విధుల్లో కొనసాగుతుండటం గమనార్హం. కేటీపీపీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఏడీఈలు సంతోష్, వీరన్న, ప్రవీణ్, లింగ నాయక్, రాజయ్య, బేగ్ తదితరులు రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టారని నిఘా వర్గాలకు సమాచారం చేరినట్లు తెలిసింది. వీరిలో కొందరు ఇక్కడ దశాబ్దానికి పైగా పాతుకపోయారని సమాచారం. సదరు ఇంజనీర్లు భూపాలపల్లితో పాటు వరంగల్ తదితర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టారని, స్థానికులతో పాటు కొందరు సిబ్బందిని ఈ వ్యాపారంలో ముందు పెట్టారని నిఘా వర్గాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అంతేకాదు ఒకరిద్దరు ఇంజనీర్లు లిక్కర్ బిజినెస్ లో కూడా స్లీపింగ్ భాగస్వాములుగా ఉన్నట్లు ప్రచారంలో ఉంది. కోల్ ప్లాంట్, ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర విభాగాల్లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఇంజనీర్లు పలువురు ఇక్కడ తిష్ట వేసిన వారి జాబితాలో ఉన్నట్లు సమాచారం. తమ స్వప్రయోజనాల కోసం స్థాన చలనం లేకుండా ఇక్కడే కొనసాగుతున్న ఇంజనీర్లు కొందరు సంస్థకు ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నట్లు తెలిసింది. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.


## 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ



అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైం : పోలీసు సాధారణ బదిలీల్లో భాగంగా 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు స్టేషన్‌లో ఐదేళ్లు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది బదిలీ కాగా 52 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు , ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు) ఏఎస్ఐ లు ఉన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హానా, ఎస్ బీ ఇన్ స్పెక్టర్ నరేష్ కుమార్, డీపీఓ సూపరింటెండెంట్ వంశీ, ఎస్సై శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సోదా..

అక్షర దర్బార్, పరకాల.పరకాల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు బాబురావు-సుమలత దంపతుల కుమారులు చైతన్య - అఖిల్ లకు దోతీ (పంచ కట్టుట) కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ . వారితోపాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జెమిని, మడికొండ ప్రమోద్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# 5 నుంచి రెవెన్యూ సదస్సులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అక్షర దర్బార్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం సచివాలయం నుండి సీఎస్ రామకృష్ణా రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే నెలాఖరు వరకు భూ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసీ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకి లాల్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### - మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు కోరారు. రోడ్డు వెడల్పులో ఇరువైపులా ఇండ్లు కోల్పోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని, ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు మంజూరు కాలేదని, దీంతో ప్రభుత్వం మారడం వల్ల వాటిని నిలిపివేశారు. ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర దర్బార్, పరకాల : దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన నిర్వహించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి , పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, నియోజకవర్గ కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్ రావు

## అధైర్యపడకండి.. అండగా నేనున్నా!

### కార్యకర్తల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి భరోసా

అక్షర దర్బార్,తొర్రూరు : అధైర్యపడవద్దు.. అండగా నేనున్నానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు భరోసానిచ్చారు. తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు అబ్దుల్లా, పెంట కొమురయ్యలు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా తొర్రూరు మండల కేంద్రంలోని కవిత హోటల్ నిర్వాహకుడు వెంకన్న ఇటీవలే అనారోగ్యంతో ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, తొర్రూరు టౌన్ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాసరావు, ఇంఛార్జ్ మాచర్ల వెంకన్న, సీనియర్ నాయకులు గుడ్డేటి మల్లయ్య, నాయకులు మెరుగు ప్రకాష్, రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త కులగణన చారిత్రాత్మక నిర్ణయం




అక్షర దర్బార్,చిట్యాల : దేశవ్యాప్త కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు గత రెండు రోజుల క్రితం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగనన చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ గజనాల రవీందర్ ఓదెల శ్రీహరి నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదం శ్రీకాంత్ అనుప మహేష్ వల్లల ప్రవీణ్ కేంసారపు ప్రభాకర్ రావుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనపై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

అక్షర దర్బార్, ఆత్మకూర్ : కులగణన చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరులో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదు. బీసీల హక్కులను కాలరాయడం, బీసీల రిజర్వేషన్లను అణచివేయడమే కాంగ్రెస్ చరిత్ర అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ గురజాల శ్రీరామ్ రెడ్డి,జిల్లా



కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం కిసాన్ మోర్చా ని,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి బయ్యు పైడి బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ కమ్యూనిటీ
# మీడియేషన్ సెంటర్ ప్రారంభం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ నగరంలోని రెండవ డివిజన్ రెడ్డిపురం రోడ్డులో గల జ్యోతిర్లింగాల కాలనీలో అడ్వకేట్ పి. ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ అథారిటీ ఆఫ్ హైదరాబాద్ యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను శుక్రవారం హన్మకొండ జిల్లా జడ్జి పట్టాభి రామారావు, డిస్ట్రిక్ట్ లిగల్ సర్వీస్ అథారిటీ,సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే ముఖ్య అతిథిలు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర చుట్టుపక్కల ప్రాంతాలలో భూమి సమస్యలు , ఇతర సమస్యలు వచ్చిన మీడియేషన్ సెంటర్ ను సంప్రదించవచ్చని అన్నారు . పోలీస్ స్టేషన్ లలో ఎక్కువ సమస్యలు వస్తే ఇక్కడికి పంపించవచ్చని లేదా తప్పనిసరిగా అనుకుంటే కోర్ట్ ద్వారా పరిస్కారం చేసుకోవచ్చని అన్నారు. మీడియేషన్ సెంటర్ లో అందరికి న్యాయం జరిగేలా చూడాలని మీడియేషన్ సెంటర్ కు వెళ్తే సమస్యలు పరిస్కారం అవుతాయాని ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సై శ్రీకాంత్, మీడియేటర్స్ దివ్యరెడ్డి, యాదగిరి, రాజేంద్రప్రసాద్, దండు మోహన్ న్యాయవాదులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




అక్షర దర్బార్
Voice of the people
www.aksharadarbar.com
శుక్రవారం
02.05.2025





# 14న వరంగల్ కు
# సుందరీమణులు

- వేయిస్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ సందర్శనకు ఏర్పాట్లు
- వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య

అక్షరదర్బార్, వరంగల్: ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14న వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14న వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటక శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల్లో
# నిబంధనలు పాటించాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు కృష్ణబాబు**



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ర్యాంపులలో నియమ నిబంధనలు పాటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు అన్నారు. ఉప్పేడు వీరాపురం గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ర్యాంపులలో టిప్పర్లతో ఇష్టానుసారంగా జెసిబిలతో ఇసుకను డంపింగ్ యార్డ్ లకు తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇసుక దోపిడీదారులకు ప్రభుత్వం రెవెన్యూ అధికారుల ఆశీస్సులతో అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందన్నారు. ఆదివాసుల అభివృద్ధి,ఉపాధి అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సొసైటీలను ఏర్పాటు చేస్తే, రేజింగ్ కాంట్రాక్టర్ లు నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఇసుక దళారీలుగా మారి ఆదివాసి చట్టాలను ఇసుకలో పాతరేస్తున్నారని మండిపడ్డారు. బినామీ ఇసుక మాఫియా విధానాన్ని నిర్మూలించడానికి ఐటీడీఏ ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంతి రవీంద్ర, తుర్స శంకర్, బొగ్గుల ప్రశాంత్, పూనేమ్ రవీంద్ర, నరసింహారావు, నవదీప్, శ్రీను, రాజారం పాల్గొన్నారు.

# 4న వెలమ సంఘం సమావేశం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ కేయూ- పెద్దమ్మగడ్డ రోడ్ లో గల ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఈనెల 4న వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా 30వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించ తలపెట్టినట్లు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పేరాల మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి కాకులమర్రి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సంఘం సభ్యులు, వెలమ బంధువులు హాజరై సంఘ పటిష్టతకు తోడ్పడాలని కోరారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలను
# ఏర్పాటు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పాక్స్) ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా రెవెన్యూ మండలాల ప్రాతిపదికగా రైతు పరపతి సేవల కోసం పిఎసిఎస్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఇదే సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఆత్మకూరు మండలం పెంచికలపేట, పెద్దాపూర్, శాయంపేట మండలం శాయంపేట, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్, కమలాపూర్ మండలం కమలాపూర్, కాజీపేట మండలం కాజీపేట దర్గా, హసన్ పర్తి మండలం వంగపహాడ్ ఏరియాలలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్లు, జన ఔషధీ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, రైతులకు ఉపయోగపడే విధంగా గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, నాబార్డ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ నజీర్ సుల్తాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

# లైసెన్స్ డ్ సర్వేయర్
# శిక్షణకు దరఖాస్తులు

అక్షర దర్బార్, హైదరాబాద్: అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ లో 'లైసెన్స్ డ్ సర్వేయర్' శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని సర్వే ట్రైనింగ్ అకాడమి జాయింట్ డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ఇంటర్ లో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని, గణితం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఐటీఐ డ్రాఫ్ట్ మెన్ సివిల్, డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లో ఏదో ఒకటి చదివి ఉండాలన్నారు. ఈ నెల 5 నుంచి 17 వరకు అప్లై చేసుకోవచ్చు. శిక్షణ ఫీజు ఓసీ అభ్యర్థులకు రూ.10 వేలు, బీసీలకు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2500 ఉంటుందని వివరించారు. పూర్తి వివరాలకు 9849081489, 7032634404, 9441947339 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : aksharadarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915